**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :78 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 8 ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## చేనేత రంగానికి ఎల్లప్పుడూ ప్రభుత్వ మద్దతు



- 'ఆత్మనిర్భర్ భారత్' కల సాకారానికి ఇదొక మూలస్తంభం
- సోషల్ మీడియాలో మరో కొత్త వీడియో విడుదల చేసిన మోదీ
- చేనేత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపు
- దేశంలోని నేతన్నల కుటుంబాలకు మద్దతివ్వాలని సూచన
- చేనేతకు స్వాతంత్య్ర పోరాటంతో బలమైన అనుబంధం ఉంది

## ఉగ్రవాద రహిత వాతావరణంలోనే పాక్‌తో సంబంధాలు ముందుకు సాగుతాయి



- లోక్‌సభలో కేంద్రం స్పష్టం
- పుల్వామా ఉగ్రదాడి అనంతరం, పాకిస్థాన్‌కు ఇచ్చిన అత్యంత ప్రాధాన్యాన్ని భారత్ ఉపసంహరించుకుందన్న విదేశాంగ శాఖ
- పహల్గాం దాడికి బదులుగా కఠినమైన నిర్ణయాలు తీసుకుందని తెలిపిన జైశంకర్

## ఈ 20 పెట్రోల్ చాలా పెద్ద సమస్య



- ఇది ప్రజల వాహనాలను నాశనం చేస్తోంది: రాహుల్
- ఈ 20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు సిద్ధమవుతున్న కాంగ్రెస్
- వాహనాలు నాశనమవుతున్నాయని రాహుల్ మండిపాటు
- ప్రజల డబ్బును కేంద్రప్రభుత్వం లూటీ చేస్తోందని విమర్శలు



## రెండు రోజులు.. పిడుగులతో కూడిన వర్షాలు

**అమరావతి**

ఉపరితల ఆవర్తన ప్రభావంతో 24 గంటల్లోపు వాయువ్య బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న పశ్చిమ బెంగాల్ తీరప్రాంతాలలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీని ప్రభావంతో రానున్న రెండురోజులు రాష్ట్రంలో మేఘావృతమైన వాతావరణంతోపాటు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడే సమయంలో చెట్లు, పోల్స్ , హోర్డింగ్స్ వద్ద నిలబడరాదని సూచించారు. శనివారం శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఒకటి, రెండు చోట్ల భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 40-50 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, తీరప్రాంత ప్రజలు, మత్స్యకారులు తగి న జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, పోలవరం, విశాఖ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, మార్కాపురం, రాయలసీమ జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# జన్-జీ అభివృద్ధి కోరుకుంటోంది




- మాది బ్రాండ్ ఇమేజ్... వాళ్లది బ్యాడ్ ఇమేజ్
- జనరేషన్ గొడ్డలి కుట్రలు పన్నుతోంది
- చట్టం చేస్తున్నాం...బీసీలకు సంరక్షణ కల్పిస్తాం
- చీరాలలో నేతన్న సేవలో పథకం ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు

**చీరాల**

బీసీల సంరక్షణను చేపట్టే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని... దీనికోసం త్వరలోనే చట్టం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. బీసీ సంరక్షణ చట్టం కోసం ముసాయిదా సిద్ధమైందని వెల్లడించారు. శుక్రవారం 12వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా

వివరాలు 2లో..



## భయపడొద్దు, నేనున్నాను

- టీఎంసీ-శివసేన రెబల్స్‌కు ప్రధాని మోదీ భరోసా
- ఎన్డీఏ కొత్త ఎంపీలతో ప్రధాని మోదీ బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్
- టీఎంసీ, శివసేన రెబల్ ఎంపీలకు అభయమిచ్చిన ప్రధాని
- "ఆందోళన వద్దు, నేను మీతో ఉన్నాను" అంటూ భరోసా
- పార్లమెంటు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎంపీలకు సూచన



## ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ

- ప్రశాంత్ కిశోర్‌తో భేటీ అయిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం సునేత్ర పవార్
- ముంబైలోని ఆమె నివాసంలో గంటలపాటు సాగిన రహస్య చర్చలు
- కూటమిలో చీలికలు తెచ్చే పనులు చేయవద్దని బీజేపీ నేత హెచ్చరిక
- పార్టీ బలోపేతం కోసమే భేటీ అని స్పష్టం చేసిన ఎన్సీపీ వర్గాలు

## డీఎస్సీపై అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దు

- అక్టోబరులో మరో నోటిఫికేషన్: పాఠశాల విద్యాశాఖ
- డీఎస్సీలో ఎంపికైన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- పోస్టు రానివారు వచ్చే డీఎస్సీకి బాగా చదవాలని విజ్ఞప్తి చేస్తున్నాం
- అక్టోబరులో మరో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నామన్న తమీమ్ అన్సారియా



**అమరావతి**

మెగా డీఎస్సీ-2025 నిర్వహణపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలు, ఆరోపణలను అభ్యర్థులు ఎవరూ నమ్మవద్దని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇప్పటికే డీఎస్సీ ప్రక్రియపై ప్రభుత్వ ఉన్నతాధికారులు మూడుసార్లు స్పష్టమైన వివరణ ఇచ్చినప్పటికీ, ఇంకా దుష్ప్రచారం సాగుతుండటంతో మరోసారి క్లారిటీ ఇస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సంతోషి పార్వతి, వీవీవీ భాస్కర్ రెడ్డి అనే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారమే జరిగిందని వివరించారు. జోన్-1 ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లో 2 ఖాళీలు ఉండగా, హారిజాంటల్ రిజర్వేషన్ నిబంధనల మేరకే అర్హులైన అభ్యర్థికి కేటాయించామని, కడపకు చెందిన భాస్కర్ రెడ్డికి 68వ ర్యాంకురాగా, మొత్తం 8 ఖాళీల్లో చివరి పోస్టు హారిజాంటల్ రిజర్వేషన్ కింద జుబెూ అభ్యర్థికి దక్కిందని కేస్ స్టడీలతో సహా వెల్లడించారు. డీఎస్సీ-2025ని

వివరాలు 2లో..

# ఏపీలో మహిళలు, చిన్నారులకు ఇది చీకటి రోజు



- 21 రోజుల్లోగా బాధితులకు న్యాయం అందించాలన్న అలాంటి లక్ష్యాన్ని కూడా ఈ ప్రభుత్వం విమర్శించడం మరింత బాధాకరం
- ఆ లక్ష్యం వెనుక ఉద్దేశం ఒక్కటే, దర్యాప్తులో జాప్యం ఉండకూడదు
- విచారణలో ఆలస్యం ఉండకూడదు. మహిళలు, చిన్నారులపై నేరాలను అత్యంత ప్రాధాన్యతతో వేగంగా విచారించాలి
- నేరం చేస్తే చట్టం వేగంగా, కఠినంగా స్పందిస్తుందనే భయం నేరస్తుల్లో ఉండాలి

**తాడేపల్లి**

"దిశ"ను ఉపసంహరించుకోవటంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆయన మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలు, చిన్నారులకు ఇది చీకటి రోజంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. మహిళల భద్రతకు అండగా నిలిచిన ఒక సమగ్ర రక్షణ వ్యవస్థను.. రాజకీయ ఈర్ష్యతో నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. "మహిళలు, చిన్నారులపై నేరాలు, దర్యాప్తులో జాప్యం, న్యాయ ప్రక్రియలో ఆలస్యం వంటి

వివరాలు 2లో..



## ఎఫ్‌సీఆర్ఏ బిల్లు మా అంతర్గత విషయం

- అమెరికాకు భారత్ గట్టి కౌంటర్
- ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లుపై అమెరికా ఎంపీ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని స్పష్టం చేసిన విదేశాంగ శాఖ
- విదేశీ నిధుల నియంత్రణపై అమెరికాలోనూ చట్టాలున్నాయని వెల్లడి

# చేనేత కార్మికులకు అండగా ఉంటాం పరశురామ రాజు.





**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్ట్ 07:**జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విశాఖలోని ఎన్.ఎ.డి ప్రాంతంలో ఉన్న చేనేత కుటుంబాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు పరశురామ రాజు నేరుగా సందర్శించారు. కార్మికుల ఇళ్లకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారు స్వయంగా తయారుచేస్తున్న వైవిధ్యభరిత మైన వస్త్రాలను, వారి అద్భుత మైన చేనేత నైపుణ్యాన్ని స్వయంగా పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా పరశురామ రాజు మాట్లాడుతూ మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే చేనేత కళను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరి పైనా ఉందన్నారు. చేనేత రంగాభివృద్ధికి నేతన్నల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను కార్మికులకు సమగ్రంగా వివరించారు. అనంతరం చేనేత కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించి గౌరవించారు.

చేనేత రంగానికి, నేతన్నలకు ప్రత్యక్షంగా అండగా నిలిచేందుకు ప్రతీ బిజెపి నాయకుడు, కార్యకర్త వారంలో కనీసం ఒకరోజు తప్పనిసరిగా చేనేత వస్త్రాలను ధరించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాడీ రమేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్, సీనియర్ నాయకులు కొప్పల రామ్ కుమార్, వలిరెడ్డి శ్రీనివాస్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రైట్స్ విద్యా సంస్థల్లో విద్యార్థినుల భద్రత పై అవగాహన సదస్సు.

అభయ యాప్, చట్టాల పై దిశానిర్దేశం చేసిన మహిళా ఎస్ఐ పోషణ.



**అచ్యుతాపురం, పెన్ సత్తా, ఆగస్ట్ 07:**స్థానిక క్రైట్స్ విద్యా సంస్థల ప్రాంగణంలో విద్యార్థినుల భద్రత, చట్టాల పై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ పోషణ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్ఐ పోషణ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ, వారి భద్రతకు ప్రభుత్వం, పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో విద్యార్థినులు, మహిళల రక్షణ కోసం రూపొందించిన 'అభయ' యాప్ విశేషాలను, దానిని ఉపయోగించే విధానాన్ని విద్యార్థినులకు వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను తమ ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

ఎలాంటి ఇబ్బందులు లేదా వేధింపులు ఎదురైనప్పుడు విద్యార్థినులు భయపడకుండా నేరుగా పోలీసులను ఆశ్రయించాలని, ఫిర్యాదు చేసే విధానం, ఏయే చట్టాల కింద నేరాలు నమోదు చేయబడతాయనే అంశాల పై స్పష్టమైన అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

విద్యార్థినులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మస్థైర్యం కోల్పోకూడదని, సమస్య ఏదైనా వస్తే ధైర్యంగా ఎదుర్కొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని భరోసా కల్పించారు. చట్టం, పోలీసులు ఎప్పుడూ మీకు రక్షణగా ఉంటారని ఎస్ఐ పోషణ విద్యార్థులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రైట్స్ విద్యా సంస్థల కరస్పాండెంట్ రెడ్డి చిరంజీవి, డైరెక్టర్లు రెడ్డి గణేష్, విల్లూరి ప్రసాద్, ఆదిగర్ల శంకర రావు, అధ్యాపక బృందం, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత కుటుంబాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.








జిల్లాలో 288 చేనేత కుటుంబాలకు రూ.72 లక్షల ఆర్థిక సహాయం.

**పాయకరావుపేట, పెన్ సత్తా, ఆగస్టు 07:**పాయకరావుపేట చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న చేనేత సేవలు పథకం ద్వారా అనకాపల్లి జిల్లా లోని 288 చేనేత కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.25,000 చొప్పున మొత్తం రూ.72 లక్షల ఆర్థిక సహాయాన్ని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

అదేవిధంగా పాయకరావుపేట నియోజకవర్గం లోని చేనేత మహిళా సంఘాల సభ్యులకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూ.3.27 కోట్ల విలువైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ చేనేత రంగం మన దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. చేనేత కార్మికుల కష్టాన్ని, నైపుణ్యాన్ని గుర్తించి వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేత కుటుంబాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. 'చేనేత సేవలు' పథకం ద్వారా ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 ఆర్థిక సహాయం అందించడం చేనేత కార్మికులకు ఎంతో ఉపయోగకరమన్నారు. చేనేత కుటుంబాలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. అనకాపల్లి జిల్లాలో 288 చేనేత కుటుంబాలకు రూ.72 లక్షల ఆర్థిక సహాయం అందించడం సంతోషకర మైన విషయమన్నారు. చేనేత రంగంలో మహిళా సంఘాలను ప్రోత్సహించడం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ చేనేత మహిళా సంఘాలకు రూ.3.27 కోట్ల నిధులు అందించడం ద్వారా వారి కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వారికి అవసర మైన ప్రభుత్వ సహాయాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి, చేనేత కుటుంబాల ఆదాయాన్ని పెంచేందుకు సమన్వయంతో చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పేదిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి ఎం. యశ్వంత్, పాయకరావుపేట మండల అధ్యక్షులు చించాలపు ప్రదీప్, టౌన్ ప్రెసిడెంట్ యాళ్ల వరహాలు, పాండురంగ స్వామి వారి దేవస్థానం చైర్మన్ మజ్జూరి నారాయణ రావు తదితర నాయకులు, కార్యకర్తలు, చేనేత సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




# డీఎస్సీ అక్రమాల పై పరవాడ మండలంలో వైసీపీ రిలే నిరాహార దీక్ష.







**పరవాడ, పెన్ సత్తా, ఆగస్ట్ 07:**కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మేజర్ పంచాయతీ పరవాడ గ్రామంలో సంతబయులు వద్ద రిలే నిరాహార దీక్షచేశారు. శుక్రవారం వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గ పరిశీలికులు పయిల శ్రీనివాసరావు, జడ్పీటీసీ పి.ఎస్ రాజు నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ పాల్గొని దీక్ష లో కూర్చున్న వాళ్ళకి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ దీక్ష శిబిరాన్ని అనకాపల్లి జిల్లా బొడ్డేడ ప్రసాద్ వీరికి మద్దతుగా నిలిచి సంగిభావం తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి గండి రవి, చోడవరం నియోజకవర్గ పరిశీలకులు దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలు, రైతులు, రోజు వారీ కూలీలు తమ పిల్లలను ఎంతో కష్టపడి చదివించుకుంటున్నారని వారి కలలను కూటమి ప్రభుత్వం అక్రమాలతో తుంగలో తొక్కుతోందని అదీప్ రాజ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ నిర్వహణలో జరిగిన అక్రమాలకు మెరిట్ విద్యార్థులకు జరిగిన అన్యాయానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారని కష్టపడి చదివించిన తల్లిదండ్రులు తమ పిల్లలు టీచర్, డాక్టర్, లాయర్, ఇంజనీర్, సైంటిస్ట్ లేదా చార్టర్డ్ అకౌంటెంట్ కావాలని లక్షల రూపాయలు అప్పులు చేసి చదివిస్తున్నారని, ఎంతో పారదర్శకంగా జరగాల్సిన డీఎస్సీ ప్రక్రియను ఈ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని విమర్శించారు. క్వశ్చన్ పేపర్ ఆన్సర్ షీట్ మార్కుల విడుదల ప్రక్రియల్లో పారదర్శకత లోపించి విద్యార్థుల భవిష్యత్తును అడుక్కునే స్థితికి దిగజార్చారని ఆరోపించారు. రాష్ట్రంలో డిస్టింక్షన్ వచ్చి ప్రథమ ర్యాంకులు సాధించిన అర్హులైన విద్యార్థులను పక్కన పెట్టి అధికార పార్టీ కి చెందిన వ్యక్తులు తమ దగ్గర పనిచేసే వారికి అనుకూలంగా వ్యవహరించారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జీవో కన్నా రెండేళ్ల ముందే స్పోర్ట్స్ కోటా పేరిట సంస్థలను సృష్టించి నకిలీ సర్టిఫి కెట్లతో ఉద్యోగాలు కట్టబెట్టారని ధ్వజమెత్తారు. ప్రశ్నించిన అభ్యర్థులను బెదిరింపులకు గురిచేయడం వల్లే ఎంతో మంది అభ్యర్థులు వారి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాల పై బాధ్యత వహించాల్సిన మంత్రి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు విద్యార్థుల తరపున వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంఘాల మద్దతుతో ర్యాలీలు ధర్నాలు నిర్వహించనున్నామని, నీట్ నుంచి డీఎస్సీ వరకు జరిగిన అన్ని పరీక్షల అక్రమాల పై సమగ్ర విచారణ జరిపి మెరిట్ సాధించిన పేద విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలని అదీప్ రాజ్ అన్నారు. ఈ శిబిరంలో కూర్చున్న వారికి సాయంత్రం జిల్లా అధికార ప్రతినిధి చుక్క రాము నాయుడు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వర రావు, బూస అప్పలరాజు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు పెదిశెట్టి శేఖర్, మండల యువజన విభాగ అధ్యక్షుడు బండారు శ్రావణ్, మాజీ లు సర్పంచ్ వెన్నల అప్పారావు, ఎంపీటీసీ లు చప్పా ప్రభాసన్యాసిరావు, గెడ్డం పుష్ప, చంద్రరావు, బొద్దపు చిన్నారావు, ఐడి బాబు, మెంటి మహేస్, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, సుందరపు అప్పారావు, గెంజిసురేష్, కర్రి నర్సింగరావు, సాలాపు సంతోష్, నందవరపు శ్రీను వాస్, స్పీడ్ మసేను, బొబ్బిలి సత్తిబాబు, వెన్నల సింహాద్రి, బత్తి అప్పారావు, పయిల హరీష్, ముత్యాల నాయుడు మాష్టర్, కండక్టర్ అప్పల నాయుడు, దాదానాయుడు, బండారు క్రిష్ణబాబు, పల్లా గోవింద్, కె వి రాజు, పాసిల దివ్య, ఈదలపాక సన్యాసి రావు, పయిల పైడం నాయుడు, మాసవరపు అప్పారావు, ఉమామహేశ్వరి, వై.సి.పి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఆధారంగా పంటలు పండించండి.

భూమిని విష రసాయనాలతో నింపొద్దు,
ప్రకృతి ఆధారిత పంటలే ఆరోగ్యకరం.
- ప్రతి విద్యార్థి తమ ఇంటి వద్ద కూరగాయలు పండించాలి.
- బి. సత్యశ్యామల, విశాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజర్, ఎపిసిఎన్ఎఫ్.

**విశాఖపట్నం, పెన్ సత్తా, ఆగస్ట్ 07:**
ప్రకృతి ఆధారంగా పంటలు పండించండి అని ఎపిసిఎన్ఎఫ్ విశాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి సత్య శ్యామల కోరారు. శుక్రవారం ఉదయం విశాఖ జంతుప్రదర్శనశాలకు చేరువలో ఉన్న విశాఖ వ్యాలీ విద్యాసంస్థ లో ప్రిన్సిపాల్ ఈశ్వరి ప్రభాకర్ అద్యక్షతన విద్యార్థులు కూరగాయలు, ఆకుకూరలు, ట్రే నర్సరీ, ఒక ప్రాచీన గ్రామం మినియేచర్ ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సత్యశ్యామల మాట్లాడుతూ భూమిని విష రసాయనాలతో నింపొద్దు అని కోరారు. ప్రకృతి ఆధారిత పంటలే ఆరోగ్యకరం అని వివరించారు. విద్యార్థులకు ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం విషయం లో శిక్షణ ఇవ్వడం ద్వారా వారు ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించడం అవసరం అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి వద్ద కూరగాయలు పండించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ మాట్లాడుతూ తమ విద్యార్థులకు అన్ని రకాల కళల పట్ల శిక్షణ ఇవ్వడం జరిగుతోంది అని వివరించారు. అంతే కాక ఆయా విభాగాలకు ఇంచార్జ్ లను ఏర్పాటు చేశామని వివరించారు. విద్యార్థులకు ఎన్ని విధాలుగా ఏమేమి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతుంది తెలియజేశారు. తమ విద్యార్థులకు అన్ని రంగాల్లో శిక్షణ ఇవ్వడం జరిగుతోంది అని పేర్కొన్నారు. ప్రకృతి వనరులను కాపాడుకోవడం, పర్యావరణ పరి రక్షణ,







శీతోష్ణస్థితి వేడెక్కకుండా కృషి చేయాలని వారికి అవగాహన కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రి స్కిల్ సిఇఓ వి. మెహర్ ప్రసాద్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఓ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ఘనంగా గూడుపమ్మ తల్లికి సారె ఊరేగింపు





**నక్కపల్లి, పెన్ సత్తా, ఆగష్టు 07:** మండలంలో రేబాక గూడుపమ్మ తల్లికి భక్తులు భారీ ఊరేగింపుగా సారె సమర్పించారు. శుక్రవారం
రేబాక గ్రామ పంచాయతీ, ఎస్ఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సారే ఊరేగింపులో స్థానికులతో పాటు మాడుగుల, కె.కోటపాడు, ఎలమంచిలి, ఎస్.రాయవరం, పాయకరావుపేట, నక్కపల్లి, నాతవరం తదితర మండలాల నుండి మహిళలు అమ్మవారికి సారె సమర్పించారు.రేబాక గ్రామం నుంచి గూడుపమ్మవారి ఆలయం వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తరలివచ్చారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి సారె నైవేద్యంగా అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అష్టోత్తర శతనామావళి, కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో రేబాక పంచాయతీ పరిధిలోని పెద్దలు, ఎస్ఎస్ఎఫ్ జిల్లా, డివిజన్, మండల కమిటీ ప్రతినిధులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.



# స్థానిక సంస్థలకు సిద్ధంగా ఉండండి





హోం మంత్రి అనిత

**నక్కపల్లి, పెన్ సత్తా, ఆగష్టు 07:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శు క్రవారం
నక్కపల్లిమంత్రి నివాసంలో యూనిట్, క్లస్టర్, సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు.
స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతం, ఎన్నికల సన్నద్ధత, ప్రజల్లో ప్రభుత్వ సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా తీసుకెళ్లే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.
ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ, ఎన్డీఏ ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు.
టీడీపీ సిద్ధాంతం ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దడమే. అదే స్ఫూర్తితో అంకితభావంతో పనిచేస్తూ, సమష్టి కృషితో స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం విజయాన్ని సాధించే దిశగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు .





గ్రావెల్ అక్రమాల నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థ.

**పరవాడపెన్ సత్తా, ఆగష్టు 07::** పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శుక్రవారం పరవాడ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో గ్రావెల్ అక్రమాల నియంత్రణకు ఏఎంఆర్ అనే ఒక సంస్థకు ప్రభుత్వం బాధ్యతలను అప్పగించిందని ఎక్కడికక్కడ ఆ సంస్థ సిబ్బంది అనుక్షణం పర్యవేక్షిస్తూ అక్రమాలను అడ్డుకుంటున్నారని స్పష్టం చేశారు. సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వ్యవస్థలో ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం ఉండరాదని పారదర్శకంగా యంత్రాంగం పని చేయాల్సిందేనని నిర్దేశించారు. రాజకీయ నాయకుల ఒత్తిడిలకు తలొగ్గితే తర్వాత ఇబ్బంది పడతారని హెచ్చరించారు. ప్రజలకు బాధ్యత వహిస్తూ అధికారులందరూ పనిచేయాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఇటీవల వందలకోట్ల గ్రావెల్ అక్రమాలంటూ వరుసగా మీడియాలో కథనాలు వస్తున్నాయని దీనికి సంబంధించి ఆధారాలు ఉంటే తనకు ఇవ్వాలని మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. సరైన ఆధారం లేకుండా ప్రభుత్వంపైనా, వ్యక్తిగతంగా తనపైనా నిరాధార ఆరోపణలు చేయడం మంచిది కాదని హితవుపలికారు. గ్రావెల్ అక్రమాలకు సంబంధించి ఎక్కడైనా సమాచారం ఉంటే తనకు అందించాలని అర్ధరాత్రి వేళయినా అరగంటలో అక్కడికి చేరుకుని గ్రావెల్ అక్రమాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమిలోని ఏ రాజకీయ నాయకుడైనా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోనని స్పష్టం చేశారు. గ్రావెల్ అక్రమాలను అరికట్టడానికి చంద్రబాబు ప్రభుత్వం ఏఎంఆర్ సంస్థను ఏర్పాటు చేసి ఎక్కడకక్కడ నిఘా పెట్టిందని, అక్రమాలకు ఆస్కారమే లేదని పునరుద్ఘాటించారు. అనంతరం నూతనంగా ఎంపికైన అంగన్వాడి కార్యకర్తలకు తాత్కాలిక నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో మల్లికార్జున్, సబ్బవరం ఐసిడిఎస్ సిపిడిఓ లలిత కుమారి, జనసేన పార్టీ పరవాడ మండలం ఇన్చార్జి పంచకర్ల ప్రసాద్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువులు దోచినా చూస్తూ కూర్చున్న అధికారుల పై కఠిన చర్యలు తప్పవు.


- 7 మంది ఎమ్మార్వోలు, 12 మంది వీఆర్వోలకు నోటీసులు.
- ఇది కేవలం ప్రారంభం మాత్రమే.

**నరసన్నపేట, పెన్ సత్తా, ఆగస్ట్ 07:** మండలంలో ప్రభుత్వ చెరువులు, కుంటలు, రెవెన్యూ భూములను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారులు, ఉద్యోగులే అవినీతికి పాల్పడి, ఆక్రమణదారులకు వత్తాసు పలికిన ఘోర వాస్తవం మరోసారి బయటపడింది. 2008 నుండి 2018 వరకు ఈ మండలంలో పనిచేసిన 7 మంది ఎమ్మార్వోలు, 12 మంది వీఆర్వోలకు 10 రోజుల్లో వివరణ ఇవ్వాలని ప్రభుత్వం నోటీసులు జారీ చేయడం ద్వారా వారి అక్రమం ఎంతటిదో స్పష్టమైంది. లంచాలు తీసుకుని చెరువులు కబ్జా చేయించడం, ఫిర్యాదులు వచ్చినా పట్టించు కోకపోవడం, ఆక్రమణదారులతో కుమ్మక్కు కావడం, ఇదే గత కొన్ని సంవత్సరాలుగా జరిగిన తీరు. ఇప్పటికీ పాఠం నేర్చుకోలేదు
అధికారుల అలసత్వం, అవినీతి నేటికీ కొనసాగుతూనే ఉంది. చెరువులను పరిరక్షించాల్సిన వారే ఆక్రమణలకు సహకరిస్తున్నారు. ప్రజాధనంతో ఏర్పడిన నీటి వనరులను వ్యక్తుల స్వార్థానికి తాకట్టు పెడుతున్నారు. ఇది ఎంతకాలం సాగుతుంది? ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటూ ప్రజల గొంతు కోస్తున్న ఇలాంటి అధికారులను ఇక సహించేది లేదు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర చెరువుల పరి రక్షణ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మరిశర్ల మాలతి కృష్ణమూర్తి నాయుడు మాట్లాడుతూ చెరువులు కాపాడాల్సిన కాపలాదారులే దొంగలుగా మారితే సమాజం ఏమవుతుంది? అని ప్రశ్నించారు. 2008–2018 మధ్య జరిగిన అక్రమాలకు బాధ్యులైన అధికారుల పై కేవలం వివరణతో సరిపెట్టడం కాదు. వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ఆస్తులు జప్తు చేసి, జైలుకు పంపాలి.
ఇప్పటి కైనా కళ్లు తెరిచి, చేసిన తప్పులను సరిదిద్దుకుని, చెరువుల ఆక్రమణలను వెంటనే తొలగించాలి. లేకుంటే ఉత్తరాంధ్ర చెరువుల పరి రక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రతి మండలంలో ప్రజా ఉద్యమం లేపుతాం. ఒక్కొక్క అధికారి, ఒక్కొక్క ఉద్యోగి ఫైల్ తీసి విచారణ జరిపించి, కఠిన శిక్షలు పడేలా చూస్తాం. చెరువు దున్నిన వాడు, దున్నించిన వాడు ఇద్దరూ శిక్షకు అర్హులే.
ఈ సందర్భంగా సమితి తన డిమాండ్లను తెలిపింది. 1. నోటీసులు అందిన 7 మంది ఎమ్మార్వోలు, 12 మంది వీఆర్వోల పై వెంటనే సస్పెన్షన్, శాఖాపర మైన చర్యలతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేయాలి. 2. ఉత్తరాంధ్ర లోని అన్ని చెరువుల ఆక్రమణలను 30 రోజుల్లో తొలగించి, ఎఫ్టిఎల్ పరిధిని పునరుద్ధరించాలి. 3. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి అధికారుల జాబితా తయారు చేసి వారి పై విజిలెన్స్ విచారణ జరిపించాలి. చెరువు ఎవరి సొమ్ము కాదు, అది రాబోయే తరాల హక్కు, దాన్ని కాపాడలేని అధికారులు కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉత్తరాంధ్ర చెరువుల పరి రక్షణ సమితి చివరి చెరువు కాపాడే వరకు పోరాటం ఆపదు అని తెలిపారు.

# శాకాంబరిగా మాతగా చినదొడ్డిగల్లు దుర్గమ్మ

భక్తులతో కిటకిటలాడిన అమ్మవారి ఆలయం





**నక్కపల్లి, పెన్ సత్తా,ఆగస్టు 07:** నక్కపల్లి మండలం చిన దొడ్డిగల్లు లో కొలివైయున్న దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో శు క్రవారం శాకాంబరీ మాతగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు .ఆషాడ మాసం చివరి శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడంతోఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.
ఆలయ నిర్వాహకులు వెలగా సూరిబాబు ఆధ్వర్యంలో అమ్మవారికి పూలు, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో శాకాంబరి మాతగా ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో భక్తులకు, గ్రామానికి చెందిన చల్లపల్లి. రమణ దంపతుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.
ఈకార్యక్రమంలో అనకాపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ ( బిజెపి) కిసాన్ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్, నక్కపల్లి మండల సామాజిక సేవా కార్యకర్త గట్టెం. సన్యాసిరావు ఒలిమెల. తేజ,మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పి ఏ సి ఎస్ ల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు




**నక్కపల్లి, పెన్ సత్తా, ఆగష్టు 07:**నక్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తున్నామని పిఏసిఎస్ చైర్ పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి అన్నారు. శుక్రవారం నక్కపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో రైతుల అభ్యున్నతే లక్ష్యంగా తక్కువ వడ్డీపై తనఖా రుణాలను మంజూరు చేసి, రైతులకు చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా సొసైటీ చైర్ పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ, రైతులకు అందిస్తున్న రుణ సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.
ఈ రుణాల పంపిణీ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కోసూరి శ్రీను, మనబాల కొండబాబు చేతుల మీదుగా రైతులకు రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఖాన్, సిబ్బంది గోవింద్, నాగేష్, వరలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగానికి ఎల్లప్పుడూ ప్రభుత్వ మద్దతు

చేనేత రంగానికి ప్రభుత్వ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గ్రామీణ సాధికారత, మహిళల అభివృద్ధి అలాగే ఆత్మనిర్భర్ భారత్ కలను సాకారం చేయడంలో ఇదొక మూలస్తంభంగా అభివర్ణించారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ శుక్రవారం ఎక్స్?లో ఒక ట్వీట్? చేశారు. తరతరాలుగా మన సాంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్న దేశంలోని చేనేత కార్మికులు, కళాకారుల నైపుణ్యాన్ని, సృజనాత్మకతను, వారి అంకితభావాన్ని మోదీ కొనియాడారు.

ప్రజలు తమకు ఇష్టమైన చేనేత దుస్తులు లేదా ఉత్పత్తులను ధరించి, #NationalHandloomDay హాష్ట్యాగ్‌తో »GRWMµ (Get Ready With Me) వీడియోలను సోషల్ మీడియాలో పంచుకోవాలని మోదీ ఇప్పటికే పిలుపునిచ్చారు. దీనివల్ల చేనేత రంగంపై ఆధారపడిన ఎంతో మందికి ప్రోత్సాహాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలను చేనేత వస్త్రాల వైపు ఆకర్షించేందుకు, ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేయాలని, వాటి వీడియోలను పంచుకోవాలని మోదీ విజ్ఞప్తి చేశారు. గురువారం రాత్రి ఇన్‌స్టాగ్రామ్ వీడియో ద్వారా ఇందుకు సంబంధించి ఓ వీడియో పోస్టు చేశారు. చేనేత దినోత్సవ వేడుకలు నేత కార్మికులకు, చిరు వ్యాపారులకు చేయూతనివ్వడమేనని ఆయన పేర్కొన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రతిఏటా ఆగస్టు 7న జరుపుకొంటారు. స్వదేశీ వస్తువులను ప్రోత్సహించి, స్వావలంబనను పెంపొందించడం కోసం గుర్తుగా 1905 నాటి స్వదేశీ ఉద్యమానికి ఇది గుర్తుగా



నిలిచింది.

**'చేనేతకు స్వాతంత్ర్య పోరాటంతో బలమైన అనుబంధం ఉంది'**

మరోవైపు, చేనేతకు భారత స్వాతంత్ర్య పోరాటంతో బలమైన అనుబంధం ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. 1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమం అధికారికంగా ప్రారంభమైందని, బంగాల్ విభజనకు నిరసనగా మొదలైన ఈ ఉద్యమం, స్వదేశీ వస్తువులు, స్వదేశీ పరిశ్రమలు, ముఖ్యంగా దేశంలోని చేనేత కార్మికులను ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో జరిగిన 12వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను ఉద్దేశించి ముర్ము ప్రసంగించారు.

అదేవిధంగా, చేనేత రంగంలో అత్యున్నత పౌరపురస్కారంగా పరిగణించే సంత్? కబీర్? చేనేత అవార్డులను ముగ్గురు కళాకారులను రాష్ట్రపతి అందజేశారు. శతాబ్దాల కాలంనాటి నేత సంప్రదాయాలను పరిరక్షిస్తున్న కళాకారులను గౌరవిస్తూ ఈ అవార్డులను బహుకరించారు. 22 మంది నేత కార్మికులు, డిజైనర్లు, సహకార సంఘాలు, పారిశ్రామికవేత్తలకు జాతీయ చేనేత అవార్డులు 2025ను ప్రదానం చేశారు. బిచిత్‌పార్ ఖాదీ చీరను నేసినందుకు గానూ ఒడిశాకు చెందిన రామ్ మెహర్ అవార్డును అందజేయగా, ముగా సిల్క్ చీరకు అవార్డును అసోంకు చెందిన రునిమా చేతియా చౌధురి అందుకున్నారు. అలాగే, ఉత్తర్?ప్రదేశ్‌కు చెందిన షా మహమ్మద్ అన్సారీ అరుదైన జర్బఫ్ట్ శౌతమ్బరి అవధ్ జమ్దాని చీరతో చేసిన తన పనికి గుర్తింపు పొందారు. మిగిలిన 19 మందికి వీవింగ్ (నేత), డిజైన్ డెవలప్‌మెంట్, మార్కెటింగ్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి వివిధ విభాగాల్లో జాతీయ చేనేత అవార్డులను బహుకరించారు.

**చేతివృత్తి మన సంస్కృతి సంప్రదాయాలకు ఒక రూపం**

ఇదిలా ఉండగా, చేతివృత్తి కేవలం ఉపాధికి సంబంధించిన అంశం కాదని, అది మన సంస్కృతి సంప్రదాయాలకు రూపమని అని అరుణాచల్ ప్రదేశ్? ముఖ్యమంత్రి పెమా ఖండూ ఉద్ఘాటించారు. చేనేత వారసత్వానికి సజీవ రూపమని, ఈ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం దశాబ్ద కాలంగా కృషి చేసిందని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యాభివృద్ధి, డిజిటల్? కార్యక్రమాల ద్వారా 77,000 మంది చేనేత కార్మికులు సాంప్రదాయ హస్తకళలను కాపాడుతూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతాన్ని ఇస్తున్నారని పేర్కొన్నారు. దేశీయ చేనేత వస్త్రాలు, జీఐ-ట్యాగ్ ఉన్న ఉత్పత్తులను మార్కెట్లలోకి చేరవేస్తున్నారని తెలిపారు.

# ఉగ్రవాద రహిత వాతావరణంలోనే పాక్‌తో సంబంధాలు ముందుకు సాగుతాయి

ఉగ్రవాద రహిత వాతావరణంలోనే పాకిస్థాన్‌తో సంబంధాలు ముందుకు సాగుతాయని భారత్ స్పష్టం చేసింది. పాక్? ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక ప్రభుత్వ విధానంగా వాడుకుంటూ సరిహద్దు ఉగ్రవాదానికి పాల్పడుతోందని కేంద్రం పార్లమెంట్?కు శుక్రవారం తెలియజేసింది. ఈ మేరకు లోక్?సభలో ఒక లిఖిత పూర్వక సమాధానంలో విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. 2019లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి అనంతరం, పాకిస్థాన్?కు ఇచ్చిన అత్యంత ప్రాధాన్యాన్ని భారత్ ఉపసంహరించుకుందని, పాకిస్థాన్?లో తయారయ్యే లేదా అక్కడి నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై సుంకాన్ని 200 శాతానికి పెంచిందని తెలిపారు. అలాగే, 2025 ఏప్రిల్ 22న పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన పహల్గాం దాడికి బదులుగా భారత్ కఠినమైన నిర్ణయాలు తీసుకుందని జైశంకర్ చెప్పారు. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, అట్టారీ చెక్- పోస్ట్ మూసివేయడం, వీసాలపై ఆంక్షలు విధించడం, రెండు దేశాల్లోని రెస్పెక్టివ్ మిషన్లలో అధికారుల సంఖ్యను తగ్గించడం వంటి చర్యలను భారత్ తీసుకుందని తెలిపారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత జమ్మూకశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను లక్ష్యంగా భారత సైన్యం సైనిక చర్యకు దిగిందని గుర్తుచేశారు.

ప్రస్తుతం భారత్, పాక్? దేశాలు ఒకరి రాజధానిలో మరొకరు తమ దౌత్య కార్యాలయాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. సైనిక పరంగా డీజీఎంఓ స్థాయి చర్చలు, బాలిస్టిక్ క్షిపణుల



ప్రయోగ పరీక్షలకు సంబంధించిన ముందస్తు సమాచారం పంచుకోవడం, ఇరు దేశాల ఆధీనంలో ఉన్న అణు కేంద్రాలు, ఖైదీల జాబితాల వంటి అంశాలపై ఇరుపక్షాల మధ్య చర్చలు, సంప్రదింపులు జరుగుతున్నాయని వెల్లడించారు. సరిహద్దు ఉగ్రవాదం, దాని మౌలిక సదుపాయాలపై తగిన విధంగా భారత్ స్పందిస్తోందని తెలిపారు.

**ఆపదలో ఉన్న వారి కోసం 'వన్ స్టాప్ సెంటర్ల'**

ఇదిలా ఉండగా, దేశవ్యాప్తంగా హింసకు గురైన లేదా ఆపదలో ఉన్న మహిళలకు సహాయం చేయడానికి ప్రభుత్వం 1,000కి పైగా 'వన్ స్టాప్ సెంటర్ల'ను ఏర్పాటు చేసిందని ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభకు తెలియజేసింది. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ డింపుల్ యాదవ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా, మహిళా, శిశు అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ మాట్లాడారు. 2015 ఏప్రిల్?లో ఈ కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి 2026 జూన్ వరకు, దేశవ్యాప్తంగా ఈ కేంద్రాల ద్వారా 15 లక్షల మందికి పైగా మహిళలకు సాయం పొందారని తెలిపారు. జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిల్లో మిషన్ శక్తి కింద ఉన్న పథకాల పనితీరును రియల్? టైమ్?లో పర్యవేక్షించడానికి వీలుగా మంత్రిత్వ శాఖ 'మిషన్ శక్తి డాష్‌బోర్డ్'ను రూపొందించిందని ఆమె పేర్కొన్నారు. కాగా, 'మిషన్ శక్తి' మార్గదర్శకాల ప్రకారం, దేశవ్యాప్తంగా ప్రైవేట్, బహిరంగ ప్రదేశాల్లో హింసను ఎదుర్కొంటున్న లేదా ఆపదలో ఉన్న మహిళలకు ఒకే చోట తక్షణ సహాయం అందించడం ఈ వన్? స్టాప్? సెంటర్ల ముఖ్య ఉద్దేశం. మరోవైపు, భూగర్భ జలాలకు సంబంధించి కీలక సమాచారాన్ని కేంద్రం పార్లమెంట్?కు తెలిపింది. 26 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 502 జిల్లాల్లో, భూగర్భ జలాల్లో అనుమతించదగిన పరిమితి కంటే ఎక్కువ నైట్రేట్ స్థాయిలను సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ (జ+ఔదీ) గుర్తించినట్లు పేర్కొంది. జ+ఔదీ 2025 వార్షిక భూగర్భ జల నాణ్యతా నివేదికను ఉటంకిస్తూ, రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో పలు కీలక సమాచారాన్ని అందించారు. విశ్లేషించిన భూగర్భ జల నమూనాలలో 20.71 శాతం అనుమతించదగిన పరిమితిని మించి నైట్రేట్ గాఢతలు ఉన్నట్లు తెలిపారు.

# ఈ 20 పెట్రోల్ చాలా పెద్ద సమస్య

ఈ20 పెట్రోల్‌కు వ్యతిరేకంగా విపక్షాల ఆందోళన ఉధృతమవుతోంది. ఇది చాలా పెద్ద సమస్య అని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఇథనాల్ కలిసిన పెట్రోల్ ప్రజల జేబులకు చిల్లులు వేయడంతోపాటు వాహనాలను నాశనం చేస్తోందని విమర్శించారు. "దాల్ మే కుచ్ కాలా హై" (ఏదో అనుమానాస్పదంగా ఉంది) అనే హిందీ సామెతను ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో అవినీతి జరుగుతోందని రాహుల్ ఆరోపించారు. ఎక్స్‌లో ఓ వీడియోను షేర్ చేసిన రాహుల్‌గాంధీ, కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతోందన్నారు. ప్రజల వాహనాలను నాశనం చేయటమే కాకుండా వారినుంచి నేరుగా దోచుకుంటున్న ఈ-20 ఇంధన వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ పెద్దఎత్తున పోరాటం చేస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. పరిపాలనా సమస్యలు, అవినీతి కేసుల సంఖ్య అధికంగా ఉన్నందున, రాజకీయ ప్రచారాలు సమస్యలకు ఒక నిర్దిష్ట క్రమంలో ప్రాధాన్యం ఇవ్వాలని రాహుల్ అన్నారు. "ఇది క్రమపద్ధతికి సంబంధించిన విషయం. ఏ ప్రచారంలోనైనా, మనం పనుల క్రమాన్ని నిర్ణయించుకోవాలి. ప్రస్తుతం మన సమస్య ఏమిటంటే, అవినీతి ఎంతగా పెరిగిపోయిందంటే, మనం క్రమబద్ధీకరించాల్సిన సమస్యల జాబితా చాలా పెద్దదిగా ఉంది" అని గాంధీ అన్నారు. ఈ 20 ఇంధన విధానాన్ని పరిష్కరించడానికి తమ ప్రాధాన్య జాబితాలో పైకి తీసుకువస్తున్నట్లు ఆయన సంకేతం ఇచ్చారు. "బాధ పడకండి మేము ఈ సమస్యను భారీ స్థాయిలో చేపట్టబోతున్నాం. ఎందుకంటే ఇది ప్రజల కార్లను నాశనం చేస్తోంది. ప్రజల స్కూటర్లను నాశనం చేస్తోంది. ప్రజల జీవితాలను నాశనం చేస్తోంది" అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను విడుదల చేయడంపై కొనసాగుతున్న వివాదం మధ్య ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**ఎలాంటి ముప్పు లేదని కేంద్రం స్పష్టం**

మరోవైపు 20శాతం ఇథనాల్ కలిపిన ఇంధనమైన ఈ20 పెట్రోల్ వల్ల ఇంజిన్‌కు విస్తృత నష్టం లేదా అసాధారణ తుప్పు పడుతుందనడానికి ఆధారాలు ఏవీ లేవని కేంద్ర ప్రభుత్వం, ఆటోమోటివ్ సంస్థలు స్పష్టం చేశాయి. మైలేజీ తగ్గడం,



విడిభాగాల అరుగుదలపై సోషల్ మీడియాలో ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, అనుకూలమైన వాహనాలకు ఈ ఇంధనం సురక్షితమేనని అధికారులు స్పష్టం చేశారు. ఎలాంటి వ్యవస్థాగత వైఫల్యాలు లేకుండా 3 కోట్లకు పైగా కార్లు, 20 కోట్ల ద్విచక్ర వాహనాలు ఈ మిశ్రమ ఇంధనంతో నడిచాయని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ పేర్కొంది. కొన్ని పాత లేదా ఆప్టిమైజ్ చేయని ఇంజిన్లలో ఇంధన సామర్థ్యంలో 3% నుంచి 5% వరకు స్వల్ప తగ్గుదల ఉందని అధికారులు అంగీకరించారు.

**కేవలం నాలుగు కల్తీ కేసులు మాత్రమే వచ్చాయి : పూరి**

ఇదిలా ఉండగా, ఈ 20 పెట్రోల్‌పై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జూలై 28న ఒక పారిశ్రామిక సంస్థ లేఖ రాసిన తర్వాత లేవనెత్తిన ఆందోళనలకు స్పందిస్తూ, వాస్తవానికి రెండు వారాల ముందే విస్తృతమైన పరీక్షలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రత్యేక పరీక్షా బృందాలను ఉపయోగించి దేశవ్యాప్తంగా ఉన్న పెట్రోల్ స్టేషన్ల నుంచి ప్రతిరోజూ సుమారు 2,000 నమూనాలను సేకరిస్తున్నాయని తెలిపారు. రోజుకు ఆరు నుంచి ఏడు కోట్ల మంది వినియోగదారులకు సేవలు అందిస్తున్న భారత్?లోని 1,07,000 రిటైల్ ఔట్‌లెట్లలో కేవలం నాలుగు కల్తీ కేసులు మాత్రమే వచ్చాయని పేర్కొన్నారు. కానీ, కొన్ని వర్గాలు ఈ ఫలితాలను సందర్భం లేకుండా ప్రదర్శిస్తున్నాయని సూచించారు. భారతదేశ రిటైల్ ఇంధన నెట్‌వర్క్ 2014లో 52,000 ఔట్‌లెట్ల నుంచి నేడు సుమారు 1,07,000కు విస్తరించిందని చెప్పారు. వంటగ్యాస్‌పై సుంకం విధించే అవకాశం ఉందంటూ వస్తున్న వదంతులను ఆయన తోసిపుచ్చారు. ప్రస్తుతానికి ప్రభుత్వం అలాంటి ప్రతిపాదనను పరిశీలించడం లేదని స్పష్టం చేశారు. ఏడో సీఐఐ అంతర్జాతీయ ఇంధన సదస్సులో మాట్లాడిన పూరి ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఎవరో రాస్తారు, వదంతులు వ్యాప్తి చేస్తారు. ఆ తర్వాత నన్ను స్పందించమని అడుగుతారు. ఇది సరికాదు. ఇది న్యాయం కాదు. మీ దగ్గర ఏదైనా పక్కా సమాచారం ఉంటే, నాకు చెప్పండి. కానీ నాకు అలాంటి ప్రతిపాదన గురించి తెలియదు." అని పూరి అన్నారు.

ఇటీవలి ప్రపంచ అంతరాయాల సమయంలో కూడా భారతదేశ ఇంధన రిటైల్ నెట్‌వర్క్ పూర్తిగా నిలకడగా ఉందన్నారు. దీనికి వైవిధ్యభరితమైన ముడి చమురు సేకరణ, పటిష్టమైన మౌలిక సదుపాయాలు, విశ్వసనీయమైన అంతర్జాతీయ భాగస్వామ్యాలు, సాంకేతిక ఉన్నతీకరణలు, వ్యూహాత్మక నిల్వలే కారణమన్నారు. భారతదేశం ప్రస్తుతం సుమారు 74 రోజుల రిజర్వ్ సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలో మూడో అతిపెద్ద ఇంధన వినియోగదారు, దిగుమతిదారుగా అలాగే నాల్గో అతిపెద్ద రిఫైనర్‌గా ఉందన్నారు. ఇంధన డిమాండ్ ప్రపంచ సగటు కంటే సుమారు మూడు రెట్లు వేగంగా పెరుగుతోందని పూరి పేర్కొన్నారు.

## బీజేపీ, ఆరెస్సెస్ మధ్య సమన్వయం కొరవడింది

బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) మధ్య సమన్వయం లోపించిందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే విమర్శించారు. జెన్-జీ యువతపై ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ నేతలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముంబైలో జెన్-జీ, జెన్-ఆల్ఫా విద్యార్థులతో జరిగిన కార్యక్రమంలో మోహన్ భగవత్ చేసిన ప్రసంగాన్ని ఈ సందర్భంగా దీప్కే ప్రస్తావించారు. "నిరసనలు తెలుపుతున్న జెన్-జీ యువత దేశ వ్యతిరేకులు కాదు, వారి ఆందోళనల్లో నిజాయతీ ఉంది, వారికి నిరసన తెలిపే హక్కు ఉంది" అని మోహన్ భగవత్ స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీజేపీకి మార్గదర్శిగా ఉన్న భగవత్ మాటలను ఆ పార్టీ నాయకత్వం వినాలని హితవు పలికారు. గతంలో జంతర్ మంతర్ వద్ద నిరసనలు జరిగినప్పుడు బీజేపీ నేత నితిన్ నబిన్ ఆందోళనకారులను 'వైరస్' అని, కేంద్ర మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 'ఉగ్రవాదుల బీ టీమ్' అని వ్యాఖ్యానించిన విషయాన్ని అభిజిత్ దీప్కే గుర్తు చేశారు. వారి మార్గదర్శి మాటలనే బీజేపీ నేతలు ఖాతరు చేయకపోవడం సరికాదని ఆయన అన్నారు. ఈ అంశంపై మోహన్ భగవత్ నేరుగా బీజేపీ నాయకత్వంతో మాట్లాడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ భిన్నమైన వైఖరులు విస్తృత సంఘ్ పరివార్‌లో ఉన్న అంతర్గత విభేదాలను సూచిస్తున్నాయని అభిజిత్ దీప్కే పేర్కొన్నారు. తమ పార్టీ ఏ రాజకీయ భావజాలానికి కట్టుబడి ఉండదని, కేవలం దేశం, యువతకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే బృందంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## భయపడొద్దు, నేనున్నాను:

ప్రధాని నరేంద్ర మోదీ ఎన్డీయేలోని నూతన మిత్రపక్షాలకు, ముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), శివసేన (ఉద్ధవ్ వర్గం) నుంచి వచ్చిన రెబల్ ఎంపీలకు కీలక భరోసా ఇచ్చారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, నేను మీకు అండగా ఉంటాను" అని ఆయన అభయమిచ్చారు. శుక్రవారం ఉదయం తన నివాసంలో సుమారు 45 మంది ఎన్డీయే ఎంపీలతో ఏర్పాటు చేసిన అల్పాహార సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు పదేపదే అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో తృణమూల్ రెబల్స్‌తో ఏర్పడిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ), ఉద్ధవ్ ఠాక్రే వర్గం నుంచి ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన శివసేన ఎంపీలు, ఎన్సీపీ (అజిత్ పవార్) సభ్యులు పాల్గొన్నారు. సభలో గందరగోళం కారణంగా కొత్త ఎంపీలకు మాట్లాడే అవకాశం రాకపోవడం అన్యాయమని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, పార్లమెంటును ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించారు. సభా కార్యకలాపాలు సజావుగా సాగాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. పార్లమెంటు చరిత్రను అధ్యయనం చేసి, చర్చలకు సిద్ధం కావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం పురోగమిస్తుందని పేర్కొంటూ, తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల నిమిత్తం నేరుగా ప్రధానమంత్రి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. "ఎన్డీయే ఒక కుటుంబం. కూటమిలోని ప్రతి పార్టీకి, ప్రతి ఎంపీకి తగిన గౌరవం ఉంటుంది. నేను ప్రతి ఎంపీకి అండగా ఉంటాను" అని మోదీ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన ప్రతి ఒక్కరితో వ్యక్తిగతంగా మాట్లాడారు. ముఖ్యంగా మహారాష్ట్రకు చెందిన షిండే వర్గం ఎంపీలతో మరాఠీలో సంభాషించడం విశేషం.

## ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు మా అంతర్గత విషయం



విదేశీ విరాళాల నియంత్రణ సవరణ బిల్లు-2026 (ఖీజ=ూా)పై అమెరికా కాంగ్రెస్ సభ్యుడు చేసిన విమర్శలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా తమ అంతర్గత వ్యవహారమని, దీనిపై ఇతరుల వ్యాఖ్యలు అనవసరమని స్పష్టం చేసింది. విదేశీ నిధుల నియంత్రణకు సంబంధించి అమెరికాతో సహా ప్రపంచంలోని అనేక దేశాల్లో కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తుచేసింది. అమెరికాకు చెందిన రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి రైలీ మూర్ ఆగస్టు 4న మాట్లాడుతూ, ఎఫ్‌సీఆర్‌ఏ బిల్లు క్రైస్తవులపై జరుగుతున్న స్పష్టమైన దాడి అని ఆరోపించారు. ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దయినా లేదా పునరుద్ధరణ జరగకపోయినా.. చర్చిలు, మతపరమైన స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వం తన నియంత్రణలోకి తీసుకునే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విమర్శలపై గురువారం విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. భారత్‌లో చట్టాల రూపకల్పనకు పటిష్ఠమైన ప్రజాస్వామ్య ప్రక్రియ ఉందని, దేశీయ చట్టాలను సరైన కోణంలో అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. విదేశాల నుంచి వచ్చే విరాళాలను నియంత్రించే 2010 నాటి చట్టానికి సవరణలు చేస్తూ ప్రభుత్వం ఈ కొత్త బిల్లును ప్రతిపాదించింది. దీని ప్రకారం, ఎఫ్‌సీఆర్‌ఏ రిజిస్ట్రేషన్ రద్దయిన లేదా గడువు ముగిసిన సంస్థల ఆస్తులను, విదేశీ విరాళాలను నిర్వహించడానికి ప్రభుత్వం నియమించిన అధికారికి అధికారాలు లభిస్తాయి. అయితే, ప్రార్థనా స్థలాల మతపరమైన స్వభావాన్ని యథాతథంగా కాపాడతామని ఈ బిల్లులో స్పష్టం చేశారు.

## ప్రశాంత్ కిశోర్‌తో డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ భేటీ



మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత్రి సునేత్ర పవార్ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో సమావేశం కావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ పరిణామంపై అధికార మహాయుతి కూటమిలోని బీజేపీ స్పందించింది. కూటమిలో అనుమానాలకు, విభేదాలకు తావిచ్చే చర్యలకు పాల్పడవద్దని మిత్రపక్షమైన ఎన్సీపీకి పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసింది. ముంబైలోని సునేత్ర పవార్ అధికారిక నివాసం 'దేవగిరి'లో గురువారం ఈ భేటీ జరిగింది. ఆమె కుమారుడు, ఎన్సీపీ నేత పార్థ్ పవార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. గంటల తరబడి సాగిన ఈ చర్చల్లో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై మంతనాలు జరిపినట్లు ఎన్సీపీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది జనవరిలో తన భర్త, మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత సునేత్ర పవార్, ప్రశాంత్ కిశోర్‌తో భేటీ కావడం ఇది రెండోసారి. ఈ భేటీపై మహారాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ బవాన్‌కులే స్పందించారు. "కూటమిలో చీలికలు తెచ్చే ఎలాంటి చర్యలకు పూనుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ఇది ఎన్సీపీ అంతర్గత వ్యవహారమే అయినప్పటికీ, మహాయుతిలోని భాగస్వామ్య పక్షాలన్నీ కూటమి ధర్మానికి కట్టుబడి ఉండాలని, మిత్రపక్షాలను ఇబ్బంది పెట్టే పనులు చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల బీహార్‌లోని బంకిపుర్ అసెంబ్లీ ఉప ఎన్నికలో ప్రశాంత్ కిశోర్ విజయం సాధించడం గమనార్హం. గత మూడు దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న బంకిపూర్ నియోజకవర్గంలో ప్రశాంత్ కిశోర్ గెలుపొందిన నేపథ్యంలో, ఈ భేటీకి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. అయితే, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడం, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి అంశాలపైనే చర్చించినట్లు ఎన్సీపీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## సంపాదకీయం


## ట్రంప్ చిక్కుముడి?

"మేము పని పూర్తి చేశాక, మీ ప్రభుత్వాన్ని మీరే స్వాధీనం చేసుకోండి. ఇది మీ చేతికి వస్తుంది. బహుశా తరాలుగా మీకు దక్కే ఏకైక అవకాశం ఇదే కావచ్చు" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2026 ఫిబ్రవరి 28న ఇరానీయులను ఉద్దేశించి ప్రకటించారు. అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్ సర్వోన్నత నేత అయతొల్లా అలీ ఖమేనీని హతమార్చి, ఆ దేశంపై యుద్ధం ప్రకటించిన తర్వాత ఈ మాటలన్నారు. ఐదున్నర నెలలు గడిచినా, వారాల్లో ముగుస్తుందని ట్రంప్ భావించిన యుద్ధం ఇప్పటికీ కొనసాగుతోంది. ఇస్లామిక్ రిపబ్లిక్ కేవలం మనుగడ సాగించడమే కాకుండా, స్వదేశంలో, ప్రాంతీయంగా తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. దాడులు, కాల్పుల విరమణలు, చర్చలు, హెచ్చరికలు, తిరిగి దాడులు, యూ-టర్న్‌ల మధ్య ట్రంప్ ఊగిసలాడుతూ, గౌరవప్రదమైన నిష్క్రమణ కోసం అన్వేషిస్తున్నారు. కానీ యుద్ధం అసంపూర్తిగానే మిగిలిపోగా, రిస్క్ తీసుకోవడానికి వెనుకాడని టెహ్రాన్ ముందు ట్రంప్ ఒక వ్యూహాత్మక ప్రతిష్టంభనలో చిక్కుకుపోయారు. అమెరికా, ఇజ్రాయెల్ ఈ యుద్ధాన్ని నాలుగు ప్రధాన లక్ష్యాలతో ప్రారంభించాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ధ్వంసం చేయడం, క్షిపణి సామర్థ్యాన్ని కూల్చడం, హమాస్, హౌతీలు వంటి మిత్రపక్షాలకు మద్దతును అంతం చేయడం, పాలన మార్పు తీసుకురావడం. మొదటి మూడు లక్ష్యాలూ నాలుగో లక్ష్యంతో విడదీయరానివి కావడంతో, పాలన మార్పే ఈ యుద్ధానికి కేంద్ర వ్యూహాత్మక లక్ష్యంగా మారింది. కేవలం వైమానిక దాడుల ద్వారానే పాలన మార్పు తీసుకురావడం ట్రంప్ ముందున్న అసలైన సవాలు -భూసైన్యాన్ని దింపేందుకు ఆయన సిద్ధంగా లేరు. టెహ్రాన్‌పై తిరుగుబాటుకు నాయకత్వం వహించగల విశ్వసనీయ మిత్రపక్షం అమెరికాకు లేదు.

2026 ఫిబ్రవరి నాటికి, ఇజ్రాయెల్ నిరంతర ఒత్తిడితోపాటు రెండు పరిణామాలు, ఇరాన్‌ను స్వల్పకాలిక యుద్ధంలోనే ఓడించవచ్చన్న నమ్మకాన్ని ట్రంప్‌కు కలిగించాయి. మొదటిది -జనవరిలో అమెరికా వెనిజులాపై చేసిన దండయాత్ర, ప్రాణనష్టం లేకుండా అధ్యక్షుడు నికొలస్ మదురోను బంధించడం ద్వారా అద్భుత విజయంగా ముగియడం. రెండోది -జనవరిలో ఇరాన్‌లో చెలరేగిన హింసాత్మక నిరసనలు, టెహ్రాన్ ప్రభుత్వం తీవ్రంగా బలహీనపడిందన్న నమ్మకాన్ని వాషింగ్టన్, టెల్ అవీవ్‌లలో బలపరిచాయి. నాయకత్వాన్ని తుదముట్టిస్తే ప్రభుత్వం కుప్పకూలిపోతుందని భావించారు. ఇది తీవ్రమైన తప్పుడు అంచనాగా తేలింది. ఇరాన్ ప్రతిస్పందన మూడు మూలస్తంభాలపై ఆధారపడింది. రాజ్యాన్ని కాపాడుకోవడం, యుద్ధాన్ని ప్రాంతీయంగా విస్తరించడం, హోరిజాంటల్ ఎస్కలేషన్ ద్వారా అమెరికా ఆర్థిక వ్యయాన్ని పెంచడం. నాయకుడిని తొలగిస్తే కుప్పకూలిపోయే వ్యక్తిత్వ-ఆధారిత నియంతృత్వ పాలనగా ట్రంప్ ఇరాన్‌ను తప్పుగా అంచనా వేశారు. కానీ ఇరాన్ రాజ్యం లోతుగా పాతుకుపోయిన సంస్థాగత వ్యవస్థ, షియా త్యాగ భావనలను రాజకీయ విప్లవ ఆదర్శాలతో మేళవించిన సిద్ధాంతంపై ఆధారపడి ఉంది. దాడి జరిగినప్పుడు, ఈ వ్యవస్థ మరింత సంఘటితమైంది, లక్షలాది మంది జెండా చుట్టూ ఏకమయ్యారు. రెండో అంశం -అమెరికా స్థావరాలను దుర్బలమైన లక్ష్యాలుగా టెహ్రాన్ మార్చేసింది. ప్రపంచ ముడిచమురులో దాదాపు 20 శాతం ఈ మార్గం గుండా వెళ్లే హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసి, పర్షియన్ గల్ఫ్‌ను యుద్ధభూమిగా మార్చేసింది. జలసంధి మూసివేతకు అమెరికా వద్ద ఎలాంటి ప్రత్యామ్నాయ ప్రణాళిక లేకపోవడం గమనార్హం. జలమార్గం మూతపడిన తర్వాతే యుద్ధ గతిశీలత మారడం మొదలైంది. అప్పుడే ట్రంప్ వ్యూహాత్మక చొరవను కోల్పోవడం మొదలుపెట్టారు. 40 రోజుల బాంబింగ్ తర్వాత, ఏప్రిల్ 8న కాల్పుల విరమణ ప్రకటించారు. జూన్ 17న ఇరాన్‌తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసినా, దీన్ని దేశీయంగా విజయంగా చూపించలేకపోవడంతో మళ్లీ సైనిక దాడులు ప్రారంభించారు, ప్రతిసారీ ఇరాన్ ప్రతీకార చర్యలతో స్పందించింది. దాదాపు ఐదు దశాబ్దాలుగా అమెరికా ఆంక్షల కింద జీవిస్తున్న టెహ్రాన్, ప్రాంతీయ శక్తి సమతూకాన్ని పునర్నిర్మించుకునే వ్యూహాత్మక అవకాశాన్ని చూస్తూ ఈ బాధను భరించేందుకు సిద్ధంగా కనిపిస్తోంది.

యుద్ధం సాగుతున్న కొద్దీ, అసమాన యుద్ధతంత్రం నీడల నుంచి బయటకు వచ్చిన ఇరాన్, సంఘర్షణ గమనాన్ని కూడా క్రమంగా శాసిస్తూ వచ్చింది. జూలైలో అమెరికా బాంబింగ్ మళ్లీ ప్రారంభం కాగా, వాషింగ్టన్ ప్రధాన లక్ష్యం హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడంపైకి మళ్లింది. యుద్ధం నాలుగో నెలలోకి అడుగుపెట్టేసరికి, పాలన మార్పునుంచి అణు కార్యక్రమ ధ్వంసం వరకూ.. అసలైన లక్ష్యాలను పక్కనపెట్టి, టెహ్రాన్ సృష్టించిన కొత్త వ్యూహాత్మక సమస్యతో వాషింగ్టన్ తలపడాల్సి వచ్చింది. జోర్డాన్, ఇరాకీ కుర్దిస్తాన్, సిరియా, పర్షియన్ గల్ఫ్ దేశాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ యుద్ధాన్ని విస్తరించగా, యెమెన్ హౌతీలు సౌదీ చమురు కేంద్రాలపై దాడి చేసి ఎర్ర సముద్ర తీర రేవులపై నౌకా దిగ్బంధనం విధించారు. ఆగస్టు తొలివారంలో వచ్చిన తాజా వార్తల ప్రకారం, హర్మూజ్ జలసంధి తెరిచేందుకు ఒమన్ మధ్యవర్తిత్వంలో ఇరాన్-అమెరికా చర్చలు తుది దశలో ఉన్నాయి, అయితే పూర్తిస్థాయి పునరుద్ధరణ ఇంకా ఖరారు కాలేదు. అదే సమయంలో, అమెరికా క్షిపణి రక్షణ వ్యవస్థల్లో మందుగుండు నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోయినట్టు నివేదికలు వెలువడటం గమనార్హం. 21వ శతాబ్దంలో అమెరికా చేపట్టిన ప్రధాన సైనిక ప్రచారాలను పరిశీలిస్తే, ఆఫ్గానిస్తాన్, ఇరాక్, లిబియాలలో కనీసం తక్షణ సైనిక లక్ష్యాలనైనా అమెరికా సాధించింది. కానీ ఇరాన్ విషయంలో మాత్రం, తొలిదశలోనే అమెరికా యుద్ధాన్ని కోల్పోయింది. పశ్చిమాసియాలో బలహీనమైన ఉనికితో అమెరికా ఇప్పుడు మిగిలిపోగా, హర్మూజ్‌పై నియంత్రణతో ఇరాన్ ఒక పర్షియన్ గల్ఫ్ ప్రాంతీయ శక్తిగా తనను తాను తిరిగి నిలబెట్టుకుంటోంది. పాలన మార్పు సంగతి పక్కనపెడితే, తాను కూలదోయాలనుకున్న అదే పాలనతో ఒప్పందం కుదుర్చుకోవాలని నేడు ట్రంప్ కోరుకుంటున్నారు. ఈ పర్షియన్ చిక్కుముడిలో చిక్కుకుపోయిన ఆయన ముందు మంచి ఎంపికలు తక్కువగానే మిగిలాయి. ఓటమిని అంగీకరించి దౌత్యపరమైన సహనంతో ఒప్పందం కుదుర్చుకోవడం ఒకటైతే, 1956 సూయజ్ యుద్ధం నుంచి పర్షియన్ గల్ఫ్‌లో ఆధిపత్య శక్తిగా కొనసాగుతున్న వాషింగ్టన్‌కు ఇది గణనీయమైన వ్యూహాత్మక మూల్యంగా మారుతుంది. లేదంటే, విఫలమైన వైమానిక ప్రచారాన్ని పూర్తిస్థాయి దండయాత్రగా మార్చే అవకాశం ఉంది.

### పనికొచ్చే పలుకు




## సరిగ్గా వాడితే.. ఒక్క జీవితం చాలు!

ప్రముఖ అమెరికన్ గాయకుడు, నటుడు ఫ్రాంక్ సినాత్రా చెప్పిన ఓ ప్రముఖ సూక్తి ఇప్పటికీ కోట్లమందికి స్ఫూర్తి. జీవితం నిడివికంటే మనం తీసుకునే నిర్ణయాలే దాన్ని ప్రత్యేకంగా నిలుపుతాయని చెప్పే మాటలో ఎంతో నిగూడార్థం ఉంది. జీవితం ఎంతకాలం సాగిందనే దానికంటే, దాన్ని ఎంత అర్థవంతంగా గడిపామనేదే ముఖ్యం. ఇదే అంశాన్ని అమెరికాకు చెందిన దిగ్గజ గాయకుడు, నటుడు ఫ్రాంక్ సినాత్రా ఎంతో సులువైన పదాల్లో చెప్పారు. "ఈ జీవితం ఒక్కసారే లభిస్తుంది, కానీ మనం సరిగ్గా పావులు కదిపితే ఆ ఒక్కసారి చాలు" అన్నారాయన. ఆయన చెప్పిన ఈ మాటలు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ ఎంతోమందిలో ఆలోచనలు రేకెత్తిస్తున్నాయి. మళ్లీ అవకాశం వస్తే బాగుణ్ణు అని గతాన్ని తలుచుకోవడం కంటే, చేతిలో ఉన్న ఒకే ఒక్క జీవితాన్ని సరైన నిర్ణయాలతో అందంగా తీర్చిదిద్దుకోవాలని ఈ సూక్తి ప్రబోధిస్తోంది.

'పావులు సరిగ్గా కదపడం' అంటే ఏమిటి?

'ప్లే యువర్ కార్డ్స్ రైట్' అనేది పేకాట నుంచి వచ్చిన నానుడి. మన చేతికి ఎలాంటి కార్డులు వచ్చాయనే దానికంటే, వాటిని ఎంత తెలివిగా వాడామనేదే విజయాన్ని నిర్ణయిస్తుంది. జీవితంలో కూడా మనకు లభించిన పరిస్థితులను ఎలా ఉపయోగించుకున్నాం, ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నాం అనేదే అసలైన విజయమని సినాత్రా స్పష్టం చేశారు.

సమాజంలో ధనం, హోదా లేదా ఆయుష్షు ఆధారంగా విజయాన్ని కొలుస్తారు. కానీ "నేను తృప్తిగా జీవించానా?" అని మనల్ని మనం ప్రశ్నించుకోవడమే అసలైన విజయం. చేసిన తప్పులనే తలుచుకుంటూ వర్తమానాన్ని పాడుచేసుకోకుండా, ధైర్యంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం, ఇతరులకు మేలు చేయడం, ఆశయాలవైపు అడుగులు వేయడమే నిజమైన జీవితం.

ఎవరు ఈ ఫ్రాంక్ సినాత్రా?

1915 డిసెంబర్ 12న న్యూజెర్సీలోని హోబోకెన్‌లో జన్మించిన సినాత్రా, సాధారణ నేపథ్యం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయి స్టార్‌గా ఎదిగారు. "ఓల్ బ్లూ ఐస్", "ది వాయిస్"గా ప్రసిద్ధి చెందిన ఆయన, ఆరు దశాబ్దాలకు పైగా వినోద ప్రపంచాన్ని ఏలారు. 'మై వే', 'ఫ్లై మీ టు ది మూన్', 'న్యూయార్క్, న్యూయార్క్', 'స్ట్రేంజర్స్ ఇన్ ది నైట్' వంటి ఎన్నో చిరస్మరణీయ పాటలను అందించారు.

సంగీతంతోపాటు నటుడిగానూ ప్రతిభ చాటారు. 1953లో వచ్చిన 'ఫ్రమ్ హియర్ టు ఎటర్నిటీ' చిత్రంలో నటనకుగాను ఉత్తమ సహాయ నటుడిగా ఆస్కార్ అవార్డును అందుకున్నారు. డీన్ మార్టిన్, సామీ డేవిస్ జూనియర్ వంటి ప్రముఖులతో కలిసి 'రాట్ ప్యాక్' బృందంలో సందడి చేశారు. గ్రామీ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్, ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్ వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలు పొందారు. 1998 మే 14న తన 82వ ఏట ఆయన కన్నుమూశారు.

ఎప్పుడు చూడు ఇతరులతో పోల్చుకుంటూ, నిరంతరం అదనపు విజయాల వెనుక పరిగెత్తే నేటి జీవనశైలిలో సినాత్రా మాటలు ఒక కొత్త కోణాన్ని చూపిస్తాయి. ఫలితాల సంఖ్య కంటే అనుభవాల నాణ్యతకే ప్రాధాన్యమివ్వాలని గుర్తుచేస్తాయి. కెరీర్, బంధాలు, వ్యక్తిగత ఎదుగుదల ఏదైనా సరే.. రోజువారీ నిర్ణయాలే మన భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఆత్మవిశ్వాసం, స్పష్టమైన లక్ష్యంతో జీవించే ఒక్క జీవితమైనా పరిపూర్ణమైన తృప్తిని ఇస్తుందనేదే సినాత్రా అందించిన అమూల్యమైన సందేశం.

# అ'నైపుణ్య భారతం'!?


భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ) సంఖ్య 2,117కు చేరింది, 23.6 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఫోర్బ్స్ గ్లోబల్ 2000 జాబితాలోని 506 సంస్థలు ఇప్పటికే ఇక్కడ కేంద్రాలు నెలకొల్పాయి. బెంగళూరు 'ప్రపంచ జీసీసీ రాజధాని'గా, హైదరాబాద్ రెండో స్థానంలో నిలుస్తున్నాయి. అయితే, పట్టభద్రుల్లో సగంమందికి ఉద్యోగ నైపుణ్యాలు కొరవడటం ఆందోళనకరం. 2030 నాటికి ఐదువేల జీసీసీల లక్ష్యానికి నైపుణ్య పెంపే కీలకం.




బహుళజాతి సంస్థలు తమ సాంకేతిక, నవకల్పన, ఖాతాదారుల సేవా అవసరాల కోసం భారత్‌లో ఏర్పాటు చేసుకుంటున్న ఆఫ్‌షోర్ కేంద్రాలే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీలు). రెండు దశాబ్దాల క్రితం ఐటీ పరిశ్రమను తీర్చిదిద్దిన బీపీవో నమూనాకు ఇవి ఆధునిక అవతారం. కొవిడ్ అనంతరం డిజిటలీకరణ వేగవంతం కావడంతో, దేశంలో జీసీసీల విస్తరణ, నవకల్పన కేంద్రాల ఏర్పాటు మరింత జోరందుకున్నాయి. 1985లో టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ డిజైన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో భారత్‌లో జీసీసీల చరిత్ర ఆరంభమైంది. 1998లో మైక్రోసాఫ్ట్ తన మొదటి పరిశోధన-అభివృద్ధి కేంద్రమైన ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పింది. అప్పటి నుంచి రెండు దశాబ్దాల్లో భారత్ వేలాది జీసీసీలకు ప్రధాన గమ్యస్థానంగా మారింది. డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి కార్యక్రమాలు, లాభదాయకమైన యూనికార్న్ పర్యావరణ వ్యవస్థ, వ్యాపార అనుకూల నిబంధనలు, పటిష్ఠ మౌలిక వసతులు కలిసి బహుళజాతి సంస్థలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాయి. దాదాపు 53,460 కళాశాలలు, 1,400 విశ్వవిద్యాలయాలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఉన్నత విద్యా వ్యవస్థను కలిగిన భారత్, ఏటా లక్షలాది పట్టభద్రులను ఉత్పత్తి చేస్తోంది. తాజా నాస్కామ్-జిన్నోవ్ నివేదిక ప్రకారం, ప్రస్తుతం దేశంలో 2,117 జీసీసీలు, 3,728 యూనిట్ల ద్వారా పనిచేస్తుండగా, ఇవి 23.6 లక్షలమంది టెక్ నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నాయి. 2021 నుంచి ఈ రంగం 32 శాతం వృద్ధి సాధించగా, ఫోర్బ్స్ గ్లోబల్ 2000 జాబితాలోని 506 సంస్థలు ఇప్పటికే భారత్‌లో తమ కేపబిలిటీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. ఈ పర్యావరణ వ్యవస్థ మొత్తం ఆదాయం ఇప్పుడు 9,840 కోట్ల డాలర్లకు చేరుకుంది.

ఒకప్పుడు తక్కువ ఖర్చుతో బ్యాక్ ఆఫీస్ పనులకే పరిమితమైన దేశీయ జీసీసీలు, ఇప్పుడు బహుళజాతి సంస్థల కోసం ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, కృత్రిమ మేధ, సైబర్ సెక్యూరిటీ, పరిశోధన-అభివృద్ధి సేవలను అందిస్తున్నాయి. కేవలం అమలు కేంద్రాలుగా కాకుండా, సంస్థాగత వ్యూహాలను రూపొందించే వ్యూహాత్మక నాడీ కేంద్రాలుగా ఇవి పరిణామం చెందుతున్నాయని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. మరో ఐదేళ్లలో జీసీసీల ద్వారా భారత జీడీపీకి 47 వేలనుంచి 60 వేల కోట్ల డాలర్లు సమకూరుతాయని, సుమారు 2.5 కోట్ల ఉద్యోగాలు అందివస్తాయని అంచనా. 2022-23లో ఇంజినీరింగ్, పరిశోధన-అభివృద్ధి జీసీసీల ద్వారా 2,500 కోట్ల డాలర్ల ఆదాయం సమకూరగా, ఇది ఐటీ, బీపీవోల ద్వారా వచ్చిన రాబడికంటే అధికం కావడం విశేషం. నిరుడు భారత సేవా ఎగుమతుల విలువ 42,100 కోట్ల డాలర్లు కాగా, అందులో జీసీసీల వాటా 16,400 కోట్ల డాలర్లుగా నమోదైంది. నేడు దేశంలోని 35కి పైగా నగరాల్లో యాభై దేశాలకు చెందిన జీసీసీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. వీటిలో సగానికి పైగా అమెరికాకు చెందినవే కాగా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాల సంస్థలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దీంతో అగ్రశ్రేణి భారతీయ నిపుణులు అంతర్జాతీయ జీసీసీ బృందాలకు నాయకత్వం వహించేందుకు స్వదేశానికి తిరిగి వస్తున్నారు. ఆల్‌స్టోమ్ కంపెనీ పరిశోధన-అభివృద్ధిలో 40 శాతం, అడోబ్ సంస్థ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో మూడో వంతు కార్యకలాపాలు ఇండియాలోనే జరుగుతున్నాయి. ఇంటెల్ ఇండియా సెమీకండక్టర్ ఇంజినీరింగ్‌లో నిమగ్నమై ఉండగా, బాష్, మెర్సిడెస్ బెంజ్, వోల్వో, జనరల్ మోటార్స్ వంటి దిగ్గజ సంస్థలు భారీయెత్తున ఆటోమొబైల్ పరిశోధన కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. దేశంలో 1,200కు పైగా జీసీసీలు కృత్రిమ మేధ, మెషీన్ లెర్నింగ్ సాంకేతికతలను వినియోగిస్తుండగా, ఎంటర్‌ప్రైజ్ ఏఐ ప్రతిభావంతుల నియామకంలో భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద కేంద్రంగా అవతరించింది. దేశంలోని 83 శాతం జీసీసీలు జనరేటివ్ ఏఐపైనా, 58 శాతం ఏజెంటిక్ ఏఐపైనా దృష్టి సారించాయి.

'భారత సిలికాన్ వ్యాలీ'గా పేరొందిన బెంగళూరులో వెయ్యికి పైగా జీసీసీలు ఉండటంతో, ఈ నగరం 'ప్రపంచ జీసీసీ రాజధాని'గా అవతరించింది. అయిదొందలకు పైగా జీసీసీలతో హైదరాబాద్ రెండోస్థానంలో నిలుస్తోంది. మైక్రోసాఫ్ట్, వెల్స్‌ఫార్గో వంటి టెక్, బీఎఫ్ఎస్ఐ దిగ్గజాలకు భాగ్యనగరం నిలయంగా మారింది. ప్రపంచంలోని టాప్ 18 ఫార్మా బహుళజాతి సంస్థల్లో తొమ్మిది హైదరాబాద్‌లోనే కేంద్రాలు కలిగి ఉండటం విశేషం. ఈ ఆవిష్కరణల కోసం జీసీసీలు భారతీయ విద్యాసంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుంటున్నాయి. బాష్ సైబర్-ఫిజికల్ సిస్టమ్స్, ఏఐ కేంద్రాల కోసం ఐఐఎస్సీ, ఐఐటీ మద్రాస్‌లకు నిధులు సమకూర్చగా, హిందీ భాషా ఏఐ సూట్ అభివృద్ధి కోసం శాంసంగ్ వీఐటీతో చేతులు కలిపింది. అయితే, జీసీసీల విస్తరణ వేగానికి తగ్గట్టుగా నైపుణ్యాభివృద్ధి సాగడం లేదన్నది ఆందోళనకరమైన అంశం. భారత్ ఏటా సుమారు 3.7 కోట్ల మంది పట్టభద్రులను ఉత్పత్తి చేస్తున్నా, దాదాపు సగం మందిలో ఉద్యోగ నైపుణ్యాలు కొరవడుతున్నాయి. కేవలం 25 శాతం ఇంజినీరింగ్ పట్టభద్రులే ఐటీ శ్రామికశక్తిలోకి ప్రవేశించడానికి అర్హత సాధిస్తున్నారు. మెట్రో నగరాల్లో ప్రతిభావంతుల కొరత, పెరుగుతున్న నిర్వహణ వ్యయాల నేపథ్యంలో, జీసీసీలు ఇప్పుడు ద్వితీయ శ్రేణి నగరాలవైపు కూడా దృష్టి సారిస్తున్నాయి. 2019లో కేవలం 5 శాతంగా ఉన్న ద్వితీయ శ్రేణి నగరాల వాటా, 2025 నాటికి 7 శాతానికి చేరగా, 2028 నాటికి ఇది 30-40 శాతానికి పెరుగుతుందని అంచనా. కాబట్టి, జీసీసీలకు అవసరమైన నైపుణ్యాలను మరింతమందికి అలవరచడం అత్యావశ్యకం. 2030 నాటికి దేశంలో ఐదు వేల జీసీసీలను ఏర్పాటు చేసి, ఏటా 1,100 కోట్ల డాలర్లకు పైగా ఆదాయాన్ని అందుకోవాలని కేంద్రం సంకల్పించింది. ఈ లక్ష్య సాధనలో రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమలు, విశ్వవిద్యాలయాలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉంది. నైపుణ్య శిక్షణ, పరిశోధన మౌలిక సదుపాయాలు, విధాన సంస్కరణలపై సమన్వయంతో పెట్టుబడి పెట్టినప్పుడే, భారత్ కేవలం అమలు కేంద్రంగా కాకుండా, ప్రపంచ నవకల్పనలకు నిజమైన కేంద్రంగా ఎదగగలదు. ■




క్రమశిక్షణ.. వెతికితే దొరికేది కాదు. అది మనలోనే ఉంటుంది. దాన్ని సులభంగా ఆచరించగలిగేలా మన శరీరాన్ని తయారు చేసుకోవాలి. మంచి నిద్ర, బలమైన కండరాలు, రక్తంలో సమతుల చక్కెరస్థాయిలు, ప్రశాంతమైన నాడీ వ్యవస్థ ద్వారా ఇది సాధ్యమవుతుంది. శరీర జీవక్రియ ఆరోగ్యంగా ఉంటేనే మనసు కూడా శారీరక క్రమశిక్షణను అనుసరిస్తుంది. ఆరోగ్యకరమైన శరీరమే క్రమశిక్షణకు పునాది. అందుకే క్రమశిక్షణను వెతకడం మానేసి, దాన్ని పెంపొందించే శారీరక పరిస్థితులను నిర్మించుకోవాలి. శరీరం సహకరించినప్పుడే, మనసు కూడా నిలకడగా నడుస్తుంది.

-మహాదేవ

### వింతల్లో వింతలు

## 40ఏళ్ల తరువాత క్షమాపణ




నలభై ఏళ్ల క్రితం దొంగిలించిన పుస్తకాన్ని క్షమాపణ లేఖ, 100 డాలర్లతో సహా తిరిగి పంపిన వింత ఘటన కాలిఫోర్నియాలో చోటుచేసుకుంది. యురేకా నగరంలోని 'బుక్‌లెగ్గర్' పుస్తక దుకాణానికి ఇటీవల ఓ పార్శిల్ చేరింది. అందులో ఎడ్వర్డ్ గోరీ రాసిన 'ది అన్‌స్ట్రంగ్ హార్ప్' పుస్తకం ఉంది. తాను హెచ్‌ఎస్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు మద్యం, డ్రగ్స్ వ్యసనంతో తీవ్ర ఇబ్బందుల్లో ఉండేవాడినని, డబ్బు అవసరం కోసమే ఈ పుస్తకాన్ని దొంగిలించానని లేఖ రాసిన వ్యక్తి వెల్లడించారు. అప్పట్లో తనకు నిజంగా కావాల్సింది డబ్బుకంటే ఆధ్యాత్మిక మేల్కొలుపు అని, కాలక్రమేణా అలాంటి మార్పు తనలో వచ్చిందని పేర్కొన్నారు. తన గ్యారేజీలో ఉన్న ఓ పెట్టెలో ఇటీవల ఈ పుస్తకం మళ్లీ కనిపించడంతో, పాత తప్పును సరిదిద్దుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆనాటి దొంగ వివరించాడు.

పెన్ సత్తా
శనివారం 8 ఆగస్టు 2026

# పేసర్లు విఫలం




కొలంబో: శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ ముంగిట భారత బౌలర్ల ప్రదర్శన నిరాశపరిచింది. శ్రీలంక క్రికెట్ ఎలెవన్‌తో మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌లో తొలి రోజు ప్రధాన బౌలర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఎస్ఎల్‌సీ ఎలెవన్.. ఆట చివరికి 8 వికెట్ల నష్టానికి 363 పరుగులు చేసింది. పూర్తి స్థాయి జట్టుతో ఈ మ్యాచ్ ఆడుతున్న భారత్.. దేశవాళీ కుర్రాళ్లతో నిండిన ఎస్ఎల్‌సీ ఎలెవన్‌ను కట్టడి చేయలేకపోయింది. స్పిన్నర్లు మానవ్ సుతార్ (2/33), రవీంద్ర జడేజా (2/64), కుల్‌దీప్ యాదవ్ (2/76) పర్వాలేదనిపించినా.. పేసర్లు మహ్మద్ సిరాజ్ (0/44), ప్రసిద్ధ్ కృష్ణ (0/32), గుర్నూర్ బ్రార్ (1/49) పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. శ్రీలంక జట్టులో ఓపెనర్లు నిషాన్ ఫెర్నాండో (66; 65 బంతుల్లో 11ఐ4, 1ఐ6), రవిందు రసంత (71; 143 బంతుల్లో 6ఐ4, 1ఐ6).. కెప్టెన్ సోనాల్ దినుష (52; 72 బంతుల్లో 5ఐ4, 1ఐ6) అర్ధశతకాలు సాధించగా.. పవన్ రత్ననాయకే (39), పసిందు సూర్యబండార (35), రమేశ్ మెండిస్ (32), అహాన్ విక్రమసింఘే (31) కూడా నిలకడగా ఆడారు. టాప్-6 బ్యాటర్లలో ప్రతి ఒక్కరూ 30 ప్లస్ స్కోర్లు సాధించడం విశేషం. ఓపెనర్ల జోరుతో తొలి 20 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 100కు పైగా పరుగులు చేసిన ఎస్ఎల్‌సీ ఎలెవన్.. ఒక దశలో 201/2తో తిరుగులేని స్థితిలో నిలిచింది. అయితే మధ్యాహ్నం తర్వాత స్పిన్నర్లు ప్రభావం చూపడంతో వికెట్లు పడ్డాయి. ఆఖర్లో పతనం కొంచెం వేగవంతమైంది. పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉన్నా సరే.. సిరాజ్, ప్రసిద్ధ్ ఒక్క వికెట్టూ తీయలేకపోవడం నిరాశ కలిగించేదే. స్పిన్నర్లలో కూడా సుతార్ మాత్రమే లంక బ్యాటర్లను ఎక్కువ ఇబ్బంది పెట్టాడు. జడేజా, కుల్‌దీప్ ఓ మోస్తరు ప్రదర్శన చేశారంతే. కొత్త స్పిన్నర్ సారాంశ్ జైన్ 11 ఓవర్లు వేసి వికెట్ తీయకుండా 54 పరుగులు ఇచ్చాడు. ఆట చివరికి నువంత (9), సుదీర (1) క్రీజులో ఉన్నారు.

సంక్షిప్త స్కోర్లు: శ్రీలంక ఎలెవన్ తొలి ఇన్నింగ్స్: 363/8 (నిషాన్ ఫెర్నాండో 66, రవిందు రసంత 71, సోనాల్ దినుష 52, పవన్ రత్ననాయకే 39, పసిందు సూర్యబండార 35, రమేశ్ మెండిస్ 32, అహాన్ విక్రమసింఘే 31; మానవ్ సుతార్ 2/33, రవీంద్ర జడేజా 2/64, కుల్‌దీప్ యాదవ్ 2/76).

**తొలి రోజు ఆటకు గిల్ దూరం**

కొలంబో: శ్రీలంకతో రెండు టెస్టుల సిరీస్ ముంగిట కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫిట్‌నెస్ టీమ్‌ఇండియాను కలవరపరుస్తోంది. గురువారం ప్రాక్టీస్ సందర్భంగా కుడి చేతి వేలికి గాయం కావడంతో తర్వాతి రోజు శ్రీలంక ఎలెవన్‌తో వార్మప్ మ్యాచ్‌లో శుభ్‌మన్ బరిలోకి దిగలేదు. దీంతో వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్ ఈ మ్యాచ్‌లో జట్టును నడిపిస్తున్నాడు. ముందు జాగ్రత్తగానే శుక్రవారం గిల్ మైదానంలోకి రాలేదని, బీసీసీఐ వైద్య బృందం అతడి పరిస్థితిని సమీక్షిస్తోందని బీసీసీఐ తెలిపింది. గిల్ తొలి రోజు ఆటకు మాత్రమే దూరంగా ఉన్నట్లు బోర్డు చెప్పిన నేపథ్యంలో శనివారం అతను అందుబాటులోకి వస్తాడని జట్టు ఆశిస్తోంది. గిల్ ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్ చేశాడంటే టెస్టు సిరీస్‌కు అతను అందుబాటులో ఉన్నట్లే. లేదంటే మాత్రం ఆందోళన తప్పదు.

# యువ రాకెట్లు దూసుకెళ్లేనా



ప్రపంచ ఛాంపియన్‌షిప్.. బ్యాడ్మింటన్‌లో అతి పెద్ద టోర్నీ! ఈ నెల 17 నుంచి జరిగే ఈ మెగా ఈవెంట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వబోతోంది. 2009 తర్వాత తొలిసారి మన దేశంలో జరుగుతున్న ఈ టోర్నీలో భారత్ తరఫున స్టార్ షట్లర్లు పి.వి.సింధు, లక్ష్యసేన్‌తో పాటు డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి బరిలో ఉన్నారు. వీళ్లంతా గతంలో పతకాలు సాధించిన వాళ్లే. వీరితో పాటు తొలిసారి ఈ మెగా టోర్నీకి అర్హత సాధించిన కొందరు పతకంపై గురి పెట్టారు. ఆ యువ కెరటాలెవరో చూద్దామా..

ఈనాడు క్రీడావిభాగం: భారత బ్యాడ్మింటన్‌లో రాకెట్‌లా దూసుకొచ్చాడు ఆయుష్ శెట్టి. పెద్ద టోర్నీల్లో కీలక విజయాలు సాధించి భవిష్యత్ తారగా మారాడు. తొలిసారి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఆడుతున్న 21 ఏళ్ల ఆయుష్.. 2023 ప్రపంచ జూనియర్ టోర్నీలో కాంస్యంతో వెలుగులోకి వచ్చాడు. ఈ ఏడాది నింగ్బోలో జరిగిన ఆసియా ఛాంపియన్‌షిప్‌లో రజతంతో మెరిశాడు. ఈ సీజన్లో థామస్ కప్‌లో భారత్ కాంస్యం గెలవడంలో ఆయుష్‌ది కీలకపాత్ర. ఎంతో పోటీ ఉండే చైనా ఓపెన్లో ప్రిక్వార్టర్స్ చేరాడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోనూ ఆయుష్ నుంచి భారత్ మెరుగైన ప్రదర్శనను ఆశిస్తోంది. కానీ అతడికి కఠినమైన డ్రానే ఎదురైంది. తొలి రౌండ్లో డిఫెండింగ్ ఛాంపియన్ షి యుకి (చైనా)తో ఆయుష్ తలపడనున్నాడు. మరి ఆ సవాల్‌ను ఎలా ఎదుర్కొంటాడో!

**ఉన్నతి.. ఓ మెరుపు**

మహిళల సింగిల్స్‌లో ఆశలు రేపుతోంది ఉన్నతి హుడా. 17 ఏళ్ల ఈ హరియాణా టీనేజర్ తక్కువ వయసులోనే ప్రతిభావంతురాలైన ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకుంది. 14 ఏళ్లకే ఒడిశా ఓపెన్ సూపర్ 100 టోర్నీలో విజేతగా నిలిచి సత్తా చాటింది. గత సంవత్సరం చైనా ఓపెన్ సూపర్ 1000 టోర్నీలో భారత దిగ్గజ ప్లేయర్ సింధును ఓడించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోనూ ఇలాంటి సంచలనాలు చేయాలనే సంకల్పంతో ఉందీ యువ కెరటం. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో తెట్ తుజార్ (మయన్మార్)తో ఉన్నతి తలపడనుంది. "ఒక యువ ప్లేయర్‌గా ప్రపంచంలో టాప్ ప్లేయర్లను ఎదుర్కోవడం పెద్ద సవాల్. ఇలాంటి టోర్నీలే మన ఆట గురించి తెలుసుకోవడానికి ఉపయోగపడతాయి. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్నా" అని ఉన్నతి తెలిపింది.

**వాళ్లు కూడా..**

రిజర్వ్ ప్లేయర్లుగా భారత జట్టులో చోటు దక్కించుకున్న అన్మోల్ ఖరబ్, మాళవిక బన్సోద్ కూడా సత్తా ఉన్న షట్లర్లే. అవకాశం వస్తే తామేంటో నిరూపించుకోవాలని చూస్తున్నారు. 19 ఏళ్ల అన్మోల్.. 2024లో ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్ గెలిచిన భారత జట్టులో సభ్యురాలు. అదే ఏడాది ఈ హరియాణా అమ్మాయి బెల్జియం, పోలెండ్ ఓపెన్లలో విజేతగా నిలిచింది. అన్మోల్‌తో పోలిస్తే కొంచెం సీనియర్ అయిన 24 ఏళ్ల మాళవిక ఇప్పటిదాకా అయిదు అంతర్జాతీయ టైటిళ్లు గెలిచింది. నాగ్‌పుర్‌కు చెందిన ఆమె 2024లో చివరిగా అజర్‌బైజాన్ టోర్నీలో విజేతగా నిలిచింది. టైటిళ్లు గెలవకపోయినా గత రెండేళ్ల నుంచి అంతర్జాతీయ సర్క్యూట్‌లో ఉనికిని చాటుకుంటోంది. మరోవైపు మహిళల డబుల్స్‌లో సిమ్రన్, కవిప్రియ తొలిసారి ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడుతున్నారు. ముంబయి షట్లర్ సిమ్రన్, తమిళనాడు అమ్మాయి కవిప్రియకు ఈ టోర్నీలో రాణించే సత్తా ఉందని అంచనా వేస్తున్నారు. మహిళల డబుల్స్ తొలి రౌండ్లో నికోల్ కరులా-మారియా (స్పెయిన్) జంటతో సిమ్రన్ ద్వయం తలపడనుంది.అరంగేట్ర టోర్నీలో ఈ జోడీ ఎలా ఆడుతుందో చూడాలి.

# పియానో వాయిస్తూ.. బుట్టబొమ్మలోని కొత్త కోణం


తెలుగు లోగిళ్లకు -బుట్టబొమ్మ-గా సుపరిచితమైన స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే ఇటీవల తనలోని సరికొత్త కళాత్మక కోణాన్ని ఆవిష్కరించి అభిమానులను ఆశ్చర్యపరిచారు. నిరంతరం సినిమాలు, గ్లామరస్ ఫోటోషూట్‌లతో బిజీగా ఉండే ఈ భామ.. తాజాగా తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేసిన ఒక క్యూట్ అండ్ స్పెషల్ వీడియో నెట్టింట విపరీతంగా వైరల్‌గా మారింది. కేవలం నటనలోనే కాకుండా సంగీతంలోనూ తనకున్న ప్రతిభను చూపేందుకు పియానో వాయిద్య ప్రదర్శనతో పూజా నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది.హాలీవుడ్‌లో ఆస్కార్ అవార్డులను కొల్లగొట్టిన పాపులర్ మ్యూజికల్ డ్రామా -లా లా ల్యాండ్-. ఈ చిత్రంలోని ఐకానిక్ మేలడీ ట్యూన్ -మియా అండ్ సెబాస్టియన్ థీమ్- ప్రతి ఒక్కరినీ మైమరిపిస్తుంది. గత కొద్దిరోజులుగా ఈ ధున్ తన మనసును బాగా వెంటాడుతోందని.. అందుకే స్వయంగా దీన్ని ఎలా ప్లే చేయాలో నేర్చుకుని.. కీబోర్డ్ - పియానోపై ప్లే చేశానని పూజా హెగ్డే వెల్లడించారు. ఎంతో ఏకాగ్రతతో, ఎంతో నైపుణ్యంతో ఆ నోట్స్ ప్లే చేస్తుంటే నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు.



నేహా శెట్టి 'పల్ప్ ఫిక్షన్' తరహా శైలి: ఆకర్షణీయమైన లుక్ సినీ కెరీర్



ఈ మ్యూజికల్ వీడియోకు పూజా హెగ్డే జోడించిన సరదా క్యాప్షన్ మరింత హంగామా సృష్టిస్తోంది. --గత కొన్ని రోజులుగా ఈ ట్యూన్ నన్ను వెంటాడుతోంది. ఎలాగైతేనేం దీన్ని ప్లే చేయడం నేర్చుకున్నాను. ఇక ఇప్పుడు హాలీవుడ్ స్టార్ హీరో ర్యాన్ గోస్లింగ్ ఇక్కడికి రావడమే ఆలస్యం!-- అంటూ చమత్కారంగా శీర్షిక రాసుకొచ్చారు. -లా లా ల్యాండ్- చిత్రంలో ర్యాన్ గోస్లింగ్ పియానో ప్లేయర్ పాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రంలోని మూడ్‌కు అనుగుణంగా పూజా సరదా వ్యాఖ్య అభిమానులను ఎంతగానో అకట్టుకుంది.ఈ వీడియోలో పూజా హెగ్డే వాయించిన పియానో ట్యూన్‌తో పాటు తన లుక్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సంప్రదాయబద్ధమైన చీరకట్టు- షార్ట్ హెయిర్ స్టైల్‌తో ఎంతో ప్రశాంతంగా, అందంగా కనిపిస్తూ నెటిజన్ల మనసులను దోచుకున్నారు. పూజాలోని సంప్రదాయం, ఆధునిక భావాలు కలగలిసి కనిపించడంతో ఈ వీడియోకు లక్షలాది లైక్స్ - వ్యూస్ లభిస్తున్నాయి. అభిమానులు ఈ రూపంలో పూజాను చూసి మురిసిపోతున్నారు.ప్రస్తుతం ఈ పోస్ట్‌పై ఫ్యాన్స్ సహా సినీ ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. -లా లా ల్యాండ్- సినిమాలో నటి ఎమా స్టోన్ చేసిన మియా పాత్రలాగే మీరు ఎంతో అందంగా ఉన్నారు.. పూజా హెగ్డే కీబోర్డ్ ప్లే చేయడం.. మధ్యలో ఆమె చిందించిన చిరునవ్వు నిజంగా అద్భుతం! అంటూ నెటిజన్లు కామెంట్ల రూపంలో తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఒక కథానాయికగా గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా... ఇలాంటి విభిన్నమైన నైపుణ్యాలను బయటపెడుతూ బుట్టబొమ్మ అందరినీ ఆకట్టుకుంటోంది. పూజా నటించిన జననాయగన్ ఇటీవలే విడుదలైన సంగతి తెలిసిందే. తదుపరి వరుస చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.



ప్రకృతి పావని ఆధునిక సొబగులను నిర్వచించింది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com